క్లుప్తంగా

నేడు అవగాహన సదస్సు

ఆమనగల్లు: ఈనెల 23న జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో పంచాయితీ వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు గౌతమ్ ఫౌండేషన్ అధ్యక్షుడు కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులకు గౌరవ సన్మానం ఉంటుందని వివరించారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

ఆమనగల్లు: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 24న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఫారూఖ్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అనిత అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీసభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

అబ్దుల్లాపూర్‌మెట్ సీఐగా మన్మోహన్

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ పీఎస్‌లో సీఐగా పనిచేస్తున్న వాసం స్వామి తో పాటు ఎస్ఐ విక్రమ్‌రెడ్డిలు బదిలీ చేస్తూ శనివారం రాచకొండ సీపీ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. సీఐ స్వామిని ఎల్‌బీనగర్ సీసీఎస్ విభాగానికి, విక్రమ్‌రెడ్డిని పోచంపల్లి స్టేషన్‌కు బదిలీ చేశారు. సీఐ స్వామి స్థానంలో ఎల్‌బీనగర్ సీసీఎస్ విభాగం సీఐ మన్మోహన్‌ను బదిలీ చేసినట్లు ఉత్తర్వులిచ్చారు.

జామియా మసీదులో ఇఫ్తార్



విందులో పాల్గొన్న ముస్లింలు

తలకొండపల్లి: పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని సర్పంచ్ లలితాజ్యోతయ్య అన్నారు. రంజాన్ ఉపవాసాల సందర్భంగా శుక్రవారం రాత్రి సర్పంచ్ మండల కేంద్రంలోని జామియా మజీద్‌లో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రారెడ్డికి నివాళి

మంచాల: మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం మాజీ మంత్రి ఇంద్రారెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆరుట్ల బ్యాంక్ కాలనీ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఇంద్రారెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధనకు ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముచ్చర్ల వెంకటేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి బహదూర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సికిందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీనివాస్, మార్కెట్ కమిటీడైరెక్టర్ జానీ పాషా, నాయకులు రఘుపతి, జంగయ్య, రాము, సురేశ్, రాజు, ఐలయ్య, వినోద్, వెంకటేశ్, ఎల్.జంగయ్య, సద్దాం, మహేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయాలకు తలుపులు విరాళం

మీర్‌పేట: ఆలయాభివృద్ధిలో భాగస్వాముల య్యేందుకే అమ్మవారికి ఆలయాలకు సొంత ఖర్చుతో తలుపులు చేయించి విరాళంగా అందజేశామని తీగల క్రాంతి కిరణ్‌రెడ్డి, స్రవంతి దంపతులు అన్నారు. మీర్‌పేట ఓల్డ్ విలేజ్‌లోని నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ ఆలయాలకు రూ.1.50లక్షలతో టేకు తలుపులను చేయించారు. ఈ మేరకు శనివారం వారు తలుపులను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. తీగల సాయినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సాయిలు అరెస్టును ఖండిస్తున్నాం

తెలంగాణ ప్రజాస్వామిక వేదిక అధ్యక్షుడు ప్రభాకర్

అబ్దుల్లాపూర్‌మెట్: విద్యుత్ కార్మికుల న్యాయబద్దమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న టీవీఈయూహెచ్-82 యూనియన్ ప్రధాన కార్యదర్శి సాయిలును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రజాస్వామిక వేదిక అధ్యక్షుడు, టీవీఈయూహెచ్-82 లీగల్ అడ్వైజర్ చిక్కుడు ప్రభాకర్ ఖండించారు. విద్యుత్ శాఖలో పీఆర్‌సీ-2022ను టీఎస్పీఈ జాక్ అంగీకరించిన విధానాన్ని వ్యతిరేకిస్తూ 29డిమాండ్ల సాధనకై ఈనెల 25నుంచి సమ్మె యధావిధిగా కొనసాగించాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమ్మెలో భాగంగా ఆయా డివిజన్ పరిధిలోని పోలీసుల అనుమతితో విధులను బహిష్కరిస్తూ ఆఫీసులకు వెళ్లకుండా శాంతియుతంగా సమ్మెను విజయవంతం చేయాలని విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు.

వైభవంగా ఆలయ బ్రహ్మోత్సవాలు

దిల్‌సుఖ్‌నగర్: అష్టలక్ష్మీ ఆలయ 27వ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 2వ రోజైన శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కడ్తాల్: ఈద్గా వద్ద ముస్లింలతో ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం: ఈద్గా వద్ద ప్రార్థనలకు హాజరైన ముస్లింలు



మంచాల: ఆరుట్లలో ఈద్గా వద్ద వివిధ పార్టీల నాయకులు

భక్తిశ్రద్ధలతో రంజాన్

కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల పరిధిలో రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఖురాన్ విశిష్టతను వివరించారు. ఆయా ప్రార్థనా మందిరాల్లో రద్దీ నెలకొంది. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం జోన్ బృందం



కడ్తాల్: రంజాన్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీలో ఈద్గా వద్ద చిన్నారులతో పోలీసులు



ఆమనగల్లు: ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



ఇబ్రహీంపట్నం: శుభాకాంక్షలు తెలుపుతున్న ఈసీ శేఖర్‌గౌడ్



తలకొండపల్లి: చుక్కాపూర్‌లో వరప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు

కులవృత్తుల సంక్షేమానికి ప్రాధాన్యం

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: కుల వృత్తుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ , జెడ్పీటీసీ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెల పెంపకం దారులకు రెండో విడుత గొర్రెలను త్వరలో అందజేస్తుందన్నారు. పెంపకందారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, ఎంపీటీసీ సభ్యుడు లచ్చిరామ్‌నాయక్, పశువైద్యుడు భానునాయక్, రైతు బంధు అధ్యక్షుడు జంగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య, రాజు, శ్రీశైలం, నారయ్య, జంగయ్య, పెంటయ్య, శేఖర్, లక్ష్మయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ

మహేందర్‌గౌడ్ ఆశయాలను సాధించాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లచ్చిరెడ్డి



మహేందర్‌గౌడ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

మంచాల: మహేందర్‌గౌడ్ ఆశయ సాధనకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్లపల్లిగూడ గ్రామంలో నిర్వహించిన బీజేపీ నాయకుడు మహేందర్‌గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహేందర్‌గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్ల క్రితం బీజేపీ మండల అధ్యక్షుడిగా మహేందర్‌గౌడ్ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశాడని తెలిపారు. బీజేపీని బలమైన శక్తిగా తయారు చేస్తున్న క్రమంలో ఆయన్ను నక్సలైట్లు మాటుగాసి కాల్చి చంపారని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వనపర్తి జిల్లా ఇన్‌చార్జి బోసుపల్లి ప్రతాప్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం కన్వీనర్ యాదగిరి రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, భాషయ్య, శ్రీశైలం, జంగయ్య గౌడ్, మండల అధ్యక్షుడు గోవర్ధన్‌చారి, ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు శేఖర్‌రెడ్డి, భిక్షపతి, ఐలయ్య, సురేశ్, వెంకటేశ్, దినేశ్, రాజు ,రవి తేజ పాల్గొన్నారు.

పేదింటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: నిరుపేద ఇళ్ల నిర్మాణలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ చేయూతనందిస్తున్నాడు. ట్రస్టు నిధుల నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నారు. మండల పరిధిలోని చంద్రధనకు చెందిన వడ్ల హేమాచారి నూతన ఇంటి నిర్మాణం చేపట్టారు. డబ్బులు లేకపోవడంతో స్థానిక నాయకులు, ఉప సర్పంచ్ సుధాకర్ ద్వారా విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ ఆయన ఇంటి నిర్మాణానికి శనివారం ట్రస్టు సభ్యులచే ఇసుక, కాంక్రీట్, సిమెంట్ స్టీల్, తదితర మెటీరీయల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్, రాజేందర్‌రెడ్డి, నర్సింహ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.


మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం

ఆమనగల్లు: మాడ్గుల మండల పరిధిలోని అవురుపల్లి గ్రామానికి చెందిన కానుగుల వీరమ్మ శనివారం మృతిచెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ సమకూర్చిన రూ.3 వేలను మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేశ్‌గౌడ్, నారాయణగౌడ్, వెంకటయ్యగౌడ్, శ్రీను, పెద్దయ్య, శ్రీశైలం, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

సేవలు విస్తరించేందుకే ట్రస్ట్‌కు సహకారం

- సాలాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు ప్రియ
- 20 క్వింటాళ్ల బియ్యం, రెండు క్వింటాళ్ల పప్పు అందజేత

కడ్తాల్: పేదలకు సేవ చేస్తున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్‌కు సాలాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు ప్రియారమేశ్ సహకారం అందించారు. శనివారం మండల కేంద్రంలో రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌ను కలిసిన ఎంపీటీసీ దంపతులు రూ.1.11లక్షల విలువైన 20 క్వింటాళ్ల బియ్యం, రెండు క్వింటాళ్ల పప్పు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ప్రియారమేశ్ మాట్లాడుతూ.. ఎంతో మంది పేదలకు సహకారం అందిస్తున్న ట్రస్ట్‌కు ఉడుత భక్తిగా తాము సాయం అందిచామన్నారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ మాట్లాడుతూ.. తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలను చూసి సాయం అందించిన ఎంపీటీసీ ఉదారతను ప్రశంసించారు. ప్రతీ ఒక్కరికి సాయం చేయాలనే ఆలోచన ఉండాలని సూచించారు. సేవల ద్వారానే గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్, సర్పంచ్ సులోచన, ఎంపీటీసీలు లచ్చిరామ్‌నాయక్, మంజుల, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, ఉప సర్పంచ్ శారద, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సాయిలు, నాయకులు రాజునాయక్, బీమన్, కుమార్, జైపాల్, దాస్య, జంగయ్య టీక్‌లాల్, భూమయ్య, భాస్కర్, రమేశ్, పాండు, శ్రీను, రాజా పాల్గొన్నారు.



ట్రస్ట్‌కు సాయం అందించిన రమేశ్‌ను సన్మానిస్తున్న దశరథ్‌నాయక్

ఘనంగా ఆవిర్భావ వేడుకలు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి సీఎం కేసీఆర్ ఏదో ఒకరంగా లబ్ధి చేకూర్చి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్నారన్నారు. ఈ నెల 25న మన్నెగూడలోని వేద ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రతీ గ్రామం నుంచి ఎంపిక చేసిన 50 మంది ముఖ్య కార్యకర్తలు, క్రియాశీలక సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి, సంస్థాగత నిర్మాణం, ఏడాదిపాటు కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలు దుష్ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ నర్మద, జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, పార్టీ నాయకులు యాదగిరి, చిలుకల బుగ్గరాములు, రమేశ్, కిషన్‌గౌడ్, బాషయ్య, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బహదూర్, బాష, శ్రీకాంత్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

క్షతగాత్రుడికి పరామర్శ

ఆమనగల్లు: పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన ఆనంద్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందాడు. ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను శనివారం బీఆర్ఎస్ మున్సిపల్ యూత్ కన్వీనర్ వడ్డె వెంకటేశ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌నాయక్, పూసల భాస్కర్, రమేశ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శాంతికుమార్

ఇబ్రహీంపట్నం రూరల్: చేవెళ్లలో ఆదివారం నిర్వహించే బీజేపీ విజయసంకల్ప సభను విజయవంతం చేయాలని యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పుప్పాల శాంతికుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా నిర్వహించే బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి గ్రామానికి చెందిన జర్పుల ఘాంస్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ తులసీరాం నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించాడు. ఆయన నాయకులు రవి, భీమా, గోపి, చందన్ సింగ్ తదితరులున్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

వనస్థలిపురం: వేసవిలో బాటసారుల దాహార్తిని దృష్టిలో ఉంచుకుని సీనియర్ సిటిజెన్స్ చలివేంద్రంను ఏర్పాటు చేయడం అభినందనీయమని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదానగర్‌లో బస్టాప్ వద్ద సీనియర్ సిటిజెన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు ఎస్.జ్ఞానేశ్వర్, కార్యదర్శి ఆర్.సూర్యనారాయణ, కేఎల్.నర్సింహారావు, కె.జగన్నాథరావు, డాక్టర్ అప్పారావు, రఘురామయ్య, బీజీవీ ప్రసాద్, టి.యాదగిరిరావు, సాంబయ్య, గోవిందాచారి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రయాణికులతోనే సంస్థకు మనుగడ

- డీఎం అశోక్‌రాజు
- కండక్టర్లకు ఛాలెంజింగ్ ట్రైనింగ్

ఇబ్రహీంపట్నం: ప్రయాణికులే మన సంస్థకు దేవుళ్లని వారి మన్ననలను పొందేందుకు ఆర్టీసీ సిబ్బంది అన్నివిధాల కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డీఎం అశోక్‌రాజు, సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రమేశ్ అన్నారు. రోడ్డు రవాణా సంస్థ రాష్ట్ర చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం డిపోలో కండక్టర్లకు ఛాలెంజింగ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ సంస్థ మనుగడకైనా ఆదాయవనరులు అవసరమన్నారు. ఆర్టీసీకి ప్రయాణిల నుంచే ఆదాయం సమకూరుతుందన్నారు. అలాంటి ప్రయాణికులతో కండక్టర్లు ఎక్కువ అనుబంధాన్ని కలిగియుంటారని చెప్పారు. నష్టాలు చవిచూడకుండా ఆర్టీసీ ఆర్థికంగా పరిపుష్టిగా మారాలంటే కండక్టర్లు ప్రమాణికులతో మర్యాదకరంగా మసులుకోవాలని, చిరునవ్వుతో పలకరిస్తూ మన్ననలను పొందాలన్నారు. ప్రయాణీకుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలు పరిశీలించాలన్నారు. వారి నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ పర్సనల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈఎం సత్తయ్య, వెల్ఫేర్ కమిటీ సభ్యులు వీరన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం అశోక్‌రాజు

ప్రజా సమస్యలను గుర్తించండి

సామ రంగారెడ్డి

లింగోజిగూడ: ఎమ్మెల్యే మార్నింగ్ వాక్‌లో పార్క్ స్థలాలను కాదు... ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని బీజేపీ రంగారెడ్డి అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. శనివారం లింగోజిగూడ డివిజన్‌లోని ధర్మపురి కాలనీలో సామ రంగారెడ్డి పర్యటించారు. కొంతకాలంగా ఈ కాలనీ సమస్యల వలయంలో కొట్టు మిట్టాడుతోందని అన్నారు. గత వర్షాకాలంలో ఈ కాలనీ మొత్తం నీట మునిగిందని, అప్పటినుంచీ ఈ కాలనీ సమస్యలు తీర్చే నాధుడే కరువయ్యాడని ఆయన అన్నారు ఇప్పటికీ డ్రైనేజీ పొంగుతున్నా.. తాగు నీటి సమస్య తీవ్రంగా ఉన్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యాడని అన్నారు. తాగునీరు లేక ఆరు నెలలు అవుతున్నా... అధికారులు, స్థానిక ఎమ్మెల్యే గానీ పట్టించుకోవడం లేదన్నారు.. వర్షాకాలం రాకముందే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో డ్రైనేజీ, మంచి నీటి సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన చేపడతామని అధికారులను రంగారెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో రాకేష్ యాదవ్, ఎన్పీ శాస్త్రి, దేవేంద్ర వరప్రసాద్, విజయ్ భాస్కర్, కృష్ణంరాజు, అశోక్, ప్రశాంతి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం

వీఓఏల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రమ

కందుకూరు: వీఓఏల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని వీఓఏల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్వీ.రమ తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన సమ్మె శనివారంతో ఆరవ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. కాగా వీరికి ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు. 19 ఏళ్లుగా వీఓఏలు సమర్ధవంతంగా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నా వారిని పట్టించుకోవడం లేదన్నారు. వీఓఏలకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు వారిని క్రమబద్ధీకరించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మరో పక్క కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌ను తీసుకొస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి.కవిత, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆలువాలు రవికుమార్, సీఐటీయూ మహేశ్వరం, కందుకూరు మండలాల కన్వీనర్లు ఏర్పుల శేఖర్, బుట్టి బాలరాజు, శివలీల, సరస్వతి, సంగీతలక్ష్మీ, పద్మ, రాంచంద్రారెడ్డి, రమేశ్, రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమ